
WISH YOU HAPPY
New Year
2024
* రైతు భరోసా కేంద్రాలు
* ఉచిత పంటల భీమా
* ఆరోగ్య శ్రీ
* ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్
* ఫీజు రీయింబర్స్‌మెంట్
* అమ్మఒడి
* వృద్ధాప్య పెన్షన్
* పోర్టుల అభివద్ధి
* ఋణ మాఫీ
* జలయజ్ఞం
* మద్య నియంత్రణ
* వైయస్ఆర్ ఆసరా
* వైయస్ఆర్ చేయూత
* పేదలందరికి ఇల్లు
మల్లెల రాజేష్ నాయుడు
చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త
రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
శ్రీ వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి గారికి
చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త
శ్రీ మల్లెల రాజేష్ నాయుడు గారికి
వై.యస్.ఆర్.సి.పి. నాయకులకు, కార్యకర్తలకు
నూతన సంవత్సవ శుభాకాంక్షలు...
చిలకలూరిపేట నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ

పట్టాభిరామునికి పల్లకీ సేవ

నరసరావుపేట ఈస్ట్: ధనుర్మాస పర్వదినాలను పురస్కరించుకొని పట్టాభిరామస్వామి ఆలయంలో ఆదివారం ఆలయ నిర్మాణ ప్రదాతల జ్ఞాపకార్థం స్వామివారికి విశేషపూజలు నిర్వహించారు. స్వామివారి విశేష కైంకర్యపరులు నాగసరపు సుబ్బరాయశ్రేష్ఠి దంపతులు, నాగసరపు రామారావు దంపతుల జ్ఞాపకార్థం ఆలయ ధర్మకర్త నాగసరపు సుబ్బరాయగుప్త, అనూరాధ దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు, పల్లకీ సేవ, నగరోత్సవం జరిపారు. ఉదయం స్వామివార్ల మూలవిరాట్లుకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. ఏడాదిలో ఒకమారు మాత్రమే నిర్వహించే వెండి పల్లకి సేవను వైభవంగా జరిపారు. సీతా రామచంద్రులు, లక్ష్మణస్వామి ఉత్సవ విగ్రహాలను వెండి పల్లకిలో అలంకరించి ఆలయ ప్రదక్షిణ గావించ్చారు. అనంతరం ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై నగరోత్సవం నిర్వహించారు. నాగసరపు రూపేష్‌గుప్త, రాందేవ్‌గుప్త దంపతులు పాల్గొని పూజలు జరిపారు.



పల్లకి సేవలో పాల్గొన్న ధర్మకర్త సుబ్బరాయగుప్త, కుటుంబ సభ్యులు

అమీన్‌సాహెబ్‌పాలెంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

నాదెండ్ల: కంటిచూపు బాగుంటేనే మనిషి మనుగడ బాగుంటుందని, అందరికీ నాణ్యమైన కంటి వైద్యం అందించాలనే సంకల్పంతో గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ రామలింగారెడ్డి చెప్పారు. మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామంలోని కోదండరామాలయం కల్యాణ మండపంలో ఆదివారం మ్యాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులే కాకుండా వివిధ గ్రామాల నుంచి వచ్చిన 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 24 మందికి శుక్లాల ఆపరేషన్ చేయించేందుకు రిఫర్ చేశారు. వీరిని గురువారం ఉచిత ప్రయాణ సౌకర్యంతో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, హెల్త్ కార్డుల ఉన్న వారికి ఉచితంగా వైద్యం చేయించనున్నట్లు తెలిపారు. ముందుగా క్యాంపును సర్పంచి కామినేని లలితా నాగేశ్వరరావు ప్రారంభించారు. ఆసుపత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు ఉన్నారు.



అమీన్‌సాహెబ్‌పాలెంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మద్యం దుకాణాల వేళల్లో మార్పు

నాదెండ్ల: రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నిబంధనలను సడలించింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆది, సోమవారాల్లో ప్రభుత్వ మద్యం దుకాణాల పనివేళలు పెంచింది. రాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాలు తెరిచిఉంచి విక్రయాలను చేయనుంది. ఈమేరకు ఆ శాఖ ఉన్నతాధికారులు సర్క్యులర్ జారీ చేశారు. పోలీసు అధికారులకు సమాచారమిచ్చారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నేడు వేడుకలు

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మె ల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవ త్సర వేడుకలు నిర్వహించనున్నారు. ఉద యం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభి మానులు పాల్గొనాలని సూచించారు. అనంతరం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వైఎస్సార్ పింఛన్ కానుక కింద లబ్ధిదారులకు రూ.3వేలు పింఛన్ నగదును ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అందజేయనున్నారు.

రొంపిచర్ల సర్పంచ్ నాగేశ్వరరావు మృతి

రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్ల గ్రామ సర్పంచ్ కొమ్ము నాగేశ్వరరావు(56) ఆదివారం మృతి చెందాడు. నాగేశ్వరరావు మృతి సమాచారం తెలుసుకున్న శాసనసభ్యుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. నాగేశ్వరరావు గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. నాగేశ్వరరావు మృతి బాధాకరమన్నారు. గ్రామ మాజీ సర్పంచ్‌లు పడాల చక్రారెడ్డి, గెల్లి చినకోటిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కురుగుంట శ్రీనివాసరెడ్డి, నాయకులు గుండాల వెంకటేష్, పచ్చవ రవీంద్రబాబు, గెల్లి కోటిరెడ్డి, గోవు నాగిరెడ్డి, గెల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నాగేశ్వరరావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

యల్లమందారెడ్డికి సత్కారం

నరసరావుపేట: స్థానిక రైల్వేస్టేషన్‌లో కమర్షియల్ సూపరింటెండెంట్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన బూసిరెడ్డి యల్లమందారెడ్డి దంపతులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శాలువాతో సత్కరించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం స్థానిక రామిరెడ్డిపేటలోని ఫంక్షన్ హాలులో నిర్వహించిన సత్కారసభకు ముఖ్యఅతిథిగా హాజరైన యల్లమందారెడ్డి దంపతులను ఆశీర్వదించారు. శేషజీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముదిరాజు కార్పొరేషన్ డైరెక్టర్ ఈఎం స్వామి, సొసైటీ కార్యదర్శి పోలూరి వెంకటరెడ్డి, కేసరి శ్రీనివాసరెడ్డి, పీడీ కృష్ణారెడ్డి, బంధుమిత్రులు పాల్గొన్నారు.

శ్రీరామ అక్షింతల శోభాయాత్ర

నరసరావుపేట ఈస్ట్: శ్రీరామ జన్మభూమి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతల శోభాయాత్ర ఆదివారం పట్టణంలో వైభవంగా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో 35 పవిత్ర అక్షింతల బ్యాగ్‌లతో దాదాపు 250మంది భక్తులు శోభాయాత్రలో పాల్గొన్నారు. శ్రీసీతారామస్వామి దేవాలయం వద్ద నుంచి బయలుదేరిన యాత్ర పట్టణ ప్రధాన వీధుల గుండా సాగింది. కార్యక్రమంలో పరిషత్ అధ్యక్షుడు ఎ.వి.ఆర్.కె.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకట వీరాంజనేయులు, కోశాధికారి పొట్టి మూర్తి జగదీష్‌కుమార్, జిల్లా ప్రముఖ్ జొన్నలగడ్డ నాగరాజేశ్వరి, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, శ్రీవాసవి మిత్రమండలి అధ్యక్షుడు చేగు వెంకటేశ్వరరావు, కొత్త రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

క్యాంటీన్ ప్రారంభం


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని న్యాయవాద సంఘం భవన ఆవరణలో నూతనంగా నిర్మించిన క్యాంటీన్ భవనాన్ని న్యాయవాద సంఘం అధ్యక్షుడు చాగంటి వీరాంజనేయ చౌదరి ప్రారంభించారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఏజీపీ సీనియర్ న్యాయవాది ఎం.ఎస్.ప్రసాద్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కర్నాటి చెన్నకేశవరెడ్డి, అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల పేర్లతో కూడిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్యాంటీన్ ఏర్పాటులో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కృషి ఎంతో విశేషమని అన్నారు. ఈ క్యాంటీన్ న్యాయవాదులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సీనియర్, జూనియర్ న్యాయవాదులు, గుమస్తాలు పాల్గొన్నారు.

గీతమ్స్‌లో నూతన సంవత్సర వేడుకలు


న్యూయర్ వేడుకల్లో గీతమ్స్ విద్యార్థులు

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని వెన్నపూస వాగులో గల గీతమ్స్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరై కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థుల వివిధ వేషధారణలతో చూపరులను అలరించారు. ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెంచిన పింఛను ఈ నెలనుంచే..

నాదెండ్ల: రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ పెన్షన్ కానుక - సామాజిక భద్రతా పింఛనుదారులకు నూతన సంవత్సరం సందర్భంగా శుభవార్త చెప్పింది. జనవరి మాసం నుంచి నెలకు రూ.3 వేలు పింఛను అమలు చేయనుంది. ఈమేరకు మండల పరిషత్ కార్యాలయానికి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయి. అయితే ప్రస్తుత పెన్షన్‌దారులతో పాటూ నూతన పింఛన్లు మంజూరు చేయనుంది. ఇప్పటికే ఆయా సచివాలయాల పరిధిలో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న నూతన పింఛనుదారుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. నాదెండ్ల మండల పరిధిలో ఈనెల 4న అధికారికంగా పింఛన్లు అందజేయనున్నట్లు ఎంపీడీఓ షేక్ జాకీర్‌హుస్సేన్ తెలిపారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ.లక్ష విరాళం

నరసరావుపేట రూరల్: ఇస్సప్పాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం పునర్నిర్మాణానికి పట్టణానికి చెందిన ముత్యగురునాథ వెంకట శివకోటిరెడ్డి, సుధాదేవి దంపతులు రూ.1,00,116లు విరాళంగా అందజేశారు. ఆలయ కార్యాలయంలో ఆదివారం ఈఓ టి.సుధాకరరెడ్డికి విరాళం చెక్కును దాతలు శివకోటిరెడ్డి దంపతులు అందించారు.


విరాళం చెక్కును ఈఓ సుధాకర రెడ్డికి అందజేస్తున్న దాతలు



అక్రమ మద్యం కేసులో నిందితుడు అరెస్ట్


అక్రమ మద్యం కేసులో పట్టుబడ్డ నిందితుడితో ఎస్‌ఐ సురేంద్రబాబు

నరసరావుపేట టౌన్: అక్రమంగా తెలంగాణ మద్యం కలిగిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్‌ఐ సురేంద్రబాబు ఆదివారం తెలిపారు. అందిన సమాచారం మేరకు మోర్ సెంటర్‌లో తనిఖీలు నిర్వహించగా నాదెండ్ల మండలం కనపర్రు గ్రామానికి చెందిన సయ్యద్ చాన్‌బాషా స్కూటీలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 5 ఫుల్ బాటిళ్ల తరలిస్తూ పట్టు బడ్డారన్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యం


కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

దుర్గి: ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కోలగుట్ల ఆంధ్ర లూథరన్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆయనకు చర్చి నిర్వాహకులు స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం చర్చిలో భారీ కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. సీఎం జగన్ బడుగు బలహీన వర్గాలకు అండగా వుండి వారి అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. పాస్టర్ చార్లెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెలిదండి గోపాల్, సర్పంచ్ మద్దికర శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఏసూరి సాయి శంకర్, పార్టీ కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయి, వైఎస్సార్‌సీపీ నాయకులు కటకం చిన వెంకటయ్య, తోటకూర నాగేశ్వరరావు, పసుపులేటి వెంకటరామయ్య, మద్దికర వెంకటరెడ్డి, మమ్ము శ్రీనివాసరావు, దేవిరెడ్డి నారాయణ, చిన మస్తాను, చాగంటి సత్యనారాయణరెడ్డి, నలబోతు మంగారావు, తోటకూర వెంకటేశ్వర్లు, సంఘ పెద్దలు, పాన్నూరు ఆదెయ్య, కత్తి దేవదానం, పాన్నూరు మేరిబాబు, పాన్నూరి భిక్షమయ్య, చంద్రయ్య, దానం పాల్గొన్నారు.








రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


మృతిచెందిన చెన్నయ్య

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ రూరల్ మండలంలోని విఠంరాజుపల్లి గ్రామ శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. నరసరావుపేట మండలం కంభంపాలెం గ్రామానికి చెందిన పగిడిపోగు చెన్నయ్య (44) బైక్‌పై వినుకొండ వైపు వస్తూ విఠంరాజుపల్లి గ్రామ సమీపంలోని కోల్డ్ స్టోరేజ్ వద్ద ఎదురుగా వస్తున్న సైకిల్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బైక్‌పై మీద ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనా ప్రాంతానికి పోలీసులు వెళ్లి మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.









ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

నాదెండ్ల: నూతన సంవత్సరం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా అన్ని గ్రామాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్‌ఐ జె.బలరామ్‌రెడ్డి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దన్నారు. మితిమీరి వేడుకలు, ప్రజలకు ఇబ్బందికరమైన పనులకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారమందించాలని కోరారు. ఫిర్యాదులకు 9440900881 నంబరులో సంప్రదించాలని కోరారు.

ఆకట్టుకున్న స్వాగత సుందరి చిత్రం


స్వాగత సుందరి


ప్రసాదరావు

వినుకొండ(నూజెండ్ల): 2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు బొడ్డుచర్ల ప్రసాదరావు గీసిన స్వాగత సుందరి చిత్రం పలువురిని ఆకట్టుకుంది. నూతన సంవత్సరంలో అందరికీ ఆయురారోగ్యాలు, సంతోషం విరజిల్లాలని కోరుకుంటూ స్వాగత సుందరి బొమ్మ గీయడం జరిగిందని ఆయన తెలిపారు.





నేడు గుంటూరు నగరపాలక సంస్థలో 'స్పందన'

నెహ్రూనగర్:స్థానిక సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10 నుంచి 1 గంట వరకు నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్డు సచివాలయాల్లోనూ ప్రతి రోజూ మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు స్పందన జరుగుతుందని పేర్కొన్నారు.













ప్రజలంతా శాంతియుత జీవితాన్ని గడపాలి

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు పిన్నెల్లి

పశర్లపాడు(రెంటచింతల): దేవుని స్మరించుకుంటూ ప్రజలంతా ప్రశాంతంగా జీవించాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పశర్లపాడు గ్రామంలో పునర్నిమించిన ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చిని రెవ. జె.ప్రభాకర్, బిషప్, వెస్ట్ గుంటూరు సినడ్, పశర్లపాడు ప్యారిష్ రెవ.వి. ప్రభుదాసు, సంఘ పెద్దలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రభువును పరిపూర్ణమైన హృదయంతో ప్రార్థించిన కుటుంబాలలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయన్నారు. రాష్ట్రంలోని ప్రతి సామాజిక వర్గం అభివృద్ధికి జగనన్న నేతృత్వంలోని ప్రభుత్వం చేయుతనందిస్తుందని అన్నారు. చర్చి పునర్నిర్మాణం కోసం, ఎస్సీ కాలనీలో మౌలిక వసతుల ఏర్పాటుకు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, సంఘ పెద్దలు ఎంతో కృషి చేశారని కొనియాడారు. అనంతరం పీవీఆర్‌ను ఫాస్టర్లు, సంఘ పెద్దలు ఘనంగా సన్మానించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ హసాన్, జెడ్పీ వైస్ చైర్మన్ శాంతిరెడ్డి నర్సిరెడ్డి, ఎంపీపీ దాసరి చాడేశ్వరి, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, మండల పార్టీయూత్ అధ్యక్షులు గొట్టం చిన్న బ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పమ్మి పెద్ద లచ్చిరెడ్డి, అల్లం ప్రతాప్ రెడ్డి, దుర్గి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, డైరెక్టర్ వెన్నా వెంకటేశ్వరరెడ్డి, పీఆర్‌డీఈ పాశం శ్రీనివాస రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కొమ్మారెడ్డి సతీష్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వై.చంద్రమ్మ, పాస్టర్లు, పార్టీ నాయకులు షేక్ మక్కస్‌వలి, తుమ్మా ఇన్నారెడ్డి, వడితే బుడ్డసైదా, గొట్టం భాస్కర్ రెడ్డి, పేర్ల ముత్తయ్య, కుందురు పేర్రెడ్డి, తదితరులున్నారు.


చర్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న పిన్నెల్లి వెంకటరామిరెడ్డి తదితరులు

కనుల పండువగా రాములోరి పట్టాభిషేకం



పాత గుంటూరు: సంపత్ నగర్ శ్రీ రామనామక్షేత్రంలో 97వ శ్రీ రామకోటి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ సీతారాముల సామ్రాజ్య పట్టాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు క్రోసూరి మురళీ కృష్ణమాచార్యులు నిర్వహణలో హోమం, విష్వక్సేన ఆరాధన, 108 కలశాలతో అభిషేకం, పంచామృతాలతో తిరుమంజన సేవ వైభవంగా నిర్వహించారు. ట్రస్టీలు లీలాసుందరి మస్తాన్‌రావు ఆధ్వర్యంలో క్షేత్రం గౌరవాధ్యక్షులు పోలిశెట్టి హరిప్రసాద్, దాతలు, అతిథుల్ని సత్కరించారు. అనంతరం శ్రీ రామచంద్రునికి కిరీట ధారణ, పుష్పాభిషేకంతో పాటు పట్టాభిషేక మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. అనంతరం భక్తులకు విశేష అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమాల్ని ఆలయ కార్యవర్గ సభ్యులు పర్యవేక్షించారు.

నేటి నుంచి సంక్రాంతి సంబరాలు

నెహ్రూనగర్: అయిశెట్టి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నుంచి స్థానిక నెహ్రూనగర్ 6వ లైనులో సంక్రాంతి సంబరాల్ని నిర్వహించనున్నట్లు చైర్మన్ అయిశెట్టి శ్రీనివాస్, 56వ డివిజన్ కార్పొరేటర్ అయిశెట్టి కనకదుర్గ తెలియజేశారు. ఆ రోజు ఉదయం 5.30గంటలకు శ్రీలక్ష్మీ నారాయణస్వామి అఖండ స్థాపన, నిత్య పూజలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. 16వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

వృద్ధులు, అనాథలకు దుప్పట్ల పంపిణీ

గుంటూరు మెడికల్: స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డి. కొండలరావు ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు జీజీహెచ్ సమీపంలో అనాథలకు, వృద్ధులకు క్షవరంతో పాటు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ స్కోప్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్ని అభినందించారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మద్దు ప్రేమజ్యోతిబాబు, రిజిస్ట్రేషన్ శాఖ రిటైర్డ్ ఐజీ యస్. బాలస్వామి, డాక్టర్ చంద్ర, రైల్వే ఎస్ఐ రమేష్, విద్యాశాఖ అధికారి ఖాసిం, గోవిందు, కందుల దీనమణి పాల్గొన్నారు.







ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం



పట్నంబజారు: నియోజకవర్గంలో సమస్యల్ని పరిష్కరించేందుకు అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరి ఫాతిమా చెప్పారు. తూర్పు నియోజకవర్గంలోని రాజాగారితోటలో ఆదివారం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ నూరి ఫాతిమా వెళ్లారు. స్థానికుల సమస్యల్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్ని వివరిస్తూ ముందుకు సాగారు. ప్రజల సమస్యల్ని తక్షణ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సైడు కాల్వలు, డ్రైనేజీ మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు జాఫర్ ఖాన్, ఆవుల కోటేశ్వరరావు, జిలాని, నూర్‌అహ్మద్, డీపీ, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమానికి కృషి

నగరంపాలెం: విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమం కోసం కృషి చేస్తామని ఏపీ రిటైర్డు పోలీస్ ఆఫీసర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, రిటైర్డు ఏఎస్పీ కాళహస్తి సత్యనారాయణ అన్నారు. బృందావన్ గార్డెన్స్‌లోని నంది ఇన్వెస్టిగేషన్, సెక్యూరిటీ సర్వీసెస్ కార్యాలయంలో ఆదివారం అసోసియేషన్ కార్యవర్గం సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, రిటైర్డు ఐజీపీ ఎం.రవిచంద్ర మాట్లాడుతూ త్వరలో సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి, సభ్యులకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. అనంతరం అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, రిటైర్డు ఏఎస్పీ వెల్లంకి లక్ష్మీనారాయణను సత్కరించారు. సమావేశంలో కె.వి.నారాయణ, ఎం.మాణిక్యలరావు, డి.వి.సుబ్బారెడ్డి, ఎస్.కృష్ణ పాల్గొన్నారు.

కమిషనర్, నేతల నూతన సంవత్సర శుభాకాంక్షలు

నెహ్రూనగర్: నగర ప్రజలకు కమిషనర్ కీర్తి చేకూరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఐక్యంగా నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

ప్రజలందరికీ శుభాలు కలగాలి: మేయర్

గుంటూరు నగర ప్రజలకు నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరం కొత్త ఆశలు, అవకాశాలు, ఆనందాలతో నిండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ శుభాలు కలగాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

శాంతి, సౌభాగ్యాలతో విలసిల్లాలి

కొరిటిపాడు : కోటి ఆశలతో నూతన సంవత్సరంలో అగుడిడుతున్న జిల్లా రైతులు, ప్రజలకు గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాము, మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతిక్కరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు చేకూరాలని, ప్రభుత్వ సుపరిపాలనలో రైతులు, ప్రజలకు సంతృప్తి స్థాయిలో సంక్షేమ ఫలాలు అందాలని వారు ఆకాంక్షించారు.

బండ్లమ్మకు ప్రత్యేక పూజలు

చందోలు(పిట్టలవానిపాలెం): చందోలులో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖి బండ్లమ్మ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పసుపు, కుంకుమలతో అర్చనలు, అభిషేకాలు జరిపించారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, మొక్కుబడులు తీర్చుకున్నారు.

























పూల బొకేల గుబాళింపు



నోరు ఊరిస్తున్న కేకులు



మిఠాయి దుకాణంలో సందడి



బిర్యానీ కోసం క్యూ

న్యూ ఇయర్ జోష్

2023 ఏడాది ముగిసింది. ఫుల్ జోష్‌తో 'న్యూ ఇయర్'కు నగర ప్రజలు గ్రాండ్ వెల్‌కమ్ పలికారు. సరిగ్గా రాత్రి 12 గంటలకు కేక్‌లను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. బేకరీలు, స్వీట్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు, వైన్ షాపు ఆదివారం మధ్యాహ్నం నుంచి కిటకిటలాడాయి. యువత పెద్దఎత్తున కేరింతలతో గల్లీల్లో ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

-సాక్షి, ఫొటోగ్రాఫర్

క్రెడాయ్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ



క్రెడాయ్ డైరీ ఆవిష్కరిస్తున్న యూనియన్ బ్యాంకు జీఎం రవీంద్రబాబు

పాత గుంటూరు: ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో క్రెడాయ్ గుంటూరు – 2024 నూతన సంవత్సర డైరీని ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి క్రెడాయ్ గుంటూరు చాప్టర్ ప్రెసిడెంట్ మామిడి రాము అధ్యక్షత వహించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం ఎం. రవీంద్రబాబు, డీజీఎం కుందన్ లాల్, ఆర్‌ఎల్‌పీ హెడ్ డి.కోటేశ్వరరావు, క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి, గుంటూరు చైర్మన్ ఆరుమళ్ల సతీష్‌రెడ్డి, సెక్రటరీ తియ్యగూర వినోద్‌రెడ్డి పాల్గొన్నారు. జీఎం రవీంద్రబాబు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగానికి రుణాల్ని ఒకటి, రెండు రోజుల్లోనే మంజూరు చేస్తున్నామని, ఈ అవకాశాన్ని క్రెడాయ్ సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆళ్ల శివారెడ్డి మాట్లాడుతూ కొత్తగా వచ్చిన జీవోలు డైరీలో ముద్రించినట్లు తెలిపారు. సతీష్ రెడ్డి మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ క్రెడాయ్ సభ్యులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. మామిడి రాము మాట్లాడుతూ భవన నిర్మాణ రంగం మెరుగుపరచడానికి జనవరి 26 ,27, 28 తేదీల్లో ప్రాపర్టీ ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మెట్టు సాంబశివారెడ్డి, సురేష్, జాయింట్ సెక్రటరీ ఆళ్ల నాగార్జునరెడ్డి, వి.శివనాగేశ్వరరావు, వి.రమాకాంత్, ట్రెజరర్ ఎం.ఎస్.వి. కార్తిక్, ఈసీ మెంబర్స్ వెంకటరెడ్డి, గోనా శివనాగబాబు, వై.పవన్ కుమార్, ఎ. భాస్కర్‌రెడ్డి, మామిడి అరుణ్ సాయి, పాదర్తి సాహిత్, ఎ.భరత్ రెడ్డి పాల్గొన్నారు.

సొసైటీ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలి

నెహ్రూనగర్: దళితులకు చెందిన సొసైటీ భూమిని అధికారుల్ని అడ్డుపెట్టుకుని అక్రమించుకునేందుకు కొందరు వ్యక్తులు కుట్ర పన్నుతున్నారని గుంటూరు మేత్రాసనం భూములు, ఆస్తుల పర్యవేక్షణాధికారి ఫాదర్ కె. జ్యోతిబాబు ఆరోపించారు. విద్యానగర్‌లోని బిషప్ హౌస్‌లో ఆదివారం గ్రామస్తులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాబు మాట్లాడుతూ చేబ్రోలు మండలం సుద్దపల్లిలో దళితులు జీవనాధారం కోసం 1967లో రెవరెండ్ ఫాదర్ భాష్యం దేవదాసు 12.58ఎకరాల భూమిని కొనుగోలు చేసి దానికి ది సెయింట్ జోసఫ్ కో ఆపరేటివ్ మిల్క్ సప్లయ్ సొసైటీ అని పేరు పెట్టినట్లు చెప్పారు. అప్పటి నుంచి సుద్దపల్లిలోని దళితులంతా ఆ స్థలంలో గేదెలు పెంపకం చేసుకుంటూ వస్తున్నారన్నారు. కొందరు ప్రైవేటు వ్యక్తులు సదరు భూమిని అక్రమించుకునేందుకు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై జూన్ 13, 2022లో అడంగల్ 1బీలో వేరే వ్యక్తుల పేరుతో రికార్డులు మార్చేశారని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు, ఎస్పీకు కూడా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఉన్నతాధికారులు స్పందించి సొసైటీ భూముల్ని దళితులకే చెందేలా చర్యలు తీసుకోవాలని జ్యోతిబాబు విజ్ఞప్తి చేశారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న శంకర కంటి ఆసుపత్రి వైద్యులు

తాడికొండ: మండల కేంద్రమైన తాడికొండలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బండ్ల కోటేశ్వరరావు మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మమ్మిత్ సింగ్ ఆధ్వర్యంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 92 మందికి శుక్లాల ఆపరేషన్ చేసేందుకు గుర్తించారు. ప్రత్యేక బస్సులో వారిని సోమవారం శంకర కంటి ఆసుపత్రికి తరలించి శస్త్ర చికిత్సలు చేయించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు కాశింశెట్టి పున్నారావు, చింతల భాస్కరరావు, యోహాను, షేక్ రఫీ, ధనేకుల హరిబాబు, పెద్దబ్బాయి, నాగేశ్వరరావు, రామారావు పాల్గొన్నారు.



రైలు పట్టాలపై యువకుడి ఆత్మహత్య

తాడేపల్లి రూరల్ : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని విజయవాడ చెన్నై రైలు మార్గంలో కొలనుకొండ వద్ద ఆదివారం గుర్తు తెలియని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ రవికిశోర్ తెలిపిన వివరాల ప్రకారం... కొలనుకొండ బ్రిడ్జి సమీపంలో తెలుపురంగు బనియన్ లాంటి టీషర్ట్, బూడిద కలర్ జీన్స్ ఫ్యాంట్ ధరించిన యువకుడు విజయవాడ చెన్నై రైలు మార్గంలో రైలు పట్టాలపై తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. గుర్తుపట్టడానికి వీల్లేకుండా మృతదేహం ఉంది. వివరాలకు తెనాలి రైల్వే పోలీసులను సంప్రదించాలని హెడ్‌కానిస్టేబుల్ రవికిశోర్ సూచించారు.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో వేడుకలు

తాడేపల్లి రూరల్ : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ఆదివారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పలుచోట్ల నూతన సంవత్సర వేడుకల్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. వైఎస్సార్ సీపీ మంగళగిరి ఇన్‌చార్జి గంజి చిరంజీవి ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద ఉదయం 9 గంటలకు కేక్ కటింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. తాడేపల్లి పట్టణ, రూరల్ అధ్యక్షులు బుర్రముక్క వేణుగోపాలస్వామిరెడ్డి, మున్నంగి వివేకానందరెడ్డి ఆధ్వర్యంలో తాడేపల్లి నవోదయ కాలనీలోని పార్టీ కార్యాలయంలో వేడుకల్ని నిర్వహిస్తున్నట్లు నేతలు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని వారు కోరారు.









అనాథాశ్రమంలో చిన్నారులకు బిస్కెట్లు, చాక్లెట్ల పంపిణీ

గుంటూరు ఎడ్యుకేషన్: తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని అనాథాశ్రమంలో ఆదివారం గుంటూరు నగరంలోని అమరావతి రోడ్డుకు చెందిన వైఎస్సార్ ఇంటిలెక్చ్యువల్ ఫోరం వ్యవస్థాపకుడు జి. శాంతమూర్తి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు, చాక్లెట్లను పంపిణీ చేశారు. కల్మషం లేని పిల్లల మధ్య నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.













క్లుప్తంగా

ఎమ్మెల్యే బొల్లా నూతన సంవత్సర శుభాకాంక్షలు



వినుకొండ(నూజెండ్ల) : నియోజకవర్గ ప్రజలకు వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరాన్ని నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రజలు పాడిపంటలతో, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.

మల్లెల రాజేష్‌నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు



చిలకలూరిపేట: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఆలోచనలు, మంచి నిర్ణయాలతో నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మంచిబాటలో, చెడుకు దూరంగా అభివృద్ధి పథంలో కొనసాగాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే గోపిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు

నర్సరావుపేట: నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ప్రజలు అందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం నూతన ఆలోచనలతో ప్రజలు ముందుకుసాగాలని కోరారు.

పూలదండలు, బొకేలు వద్దు..

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రకాష్ నగర్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఉదయం ఎనిమిది గంటల నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలియచేసే వారు విలువైన పూలదండలు, పూల బొకేలు, శాలువాలు తీసుకురావద్దని మనవి చేశారు. వీలయితే విద్యార్థులకు ఉపయోగపడే నోటు పుస్తకాలు, పలు ఆట వస్తువులు, జీవనాధారమైన మొక్కలు తేవాలని కోరారు.

పదోతరగతి ఫలితాల్లో హ్యాట్రిక్ సాధించాలి

నాదెండ్ల: 2024 నూతన ఏడాది ప్రజలకు, విద్యార్థులకు మంచి విజయాలు అందించాలని గోల్కొండ గ్రూపు సంస్థల చైర్మన్, చిరుమామిళ్ల విద్యాదాత నడికట్టు రామిరెడ్డి ఆకాంక్షించారు. ప్రజలందకీ నూతన సంవత్సరంలో మంచి జరగాలన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు పాడి పంటలతో వర్ధిల్లాలని, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఇప్పటికే రెండేళ్లుగా నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో జిల్లాలోనే మొదటిస్థానంలో నిలిచారని, ఈ ఏడాది కూడా మంచి ఫలితాలతో హ్యాట్రిక్ సాధించాలని ఆకాంక్షించారు.

అయ్యప్ప ఆలయానికి స్థలం కేటాయించండి

అచ్చంపేట: మండల కేంద్రమైన అచ్చంపేటలో అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి కావలసిన స్థలాన్ని కేటాయించాలని అయ్యప్పస్వామి ఆలయ సేవా సమితి సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావును అర్థించారు. ప్రతి ఏటా స్థానిక హరిహర క్షేత్రంలోని శివాలయంలో అయ్యప్ప దీక్షాపరులకు అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని, దీక్షాపరులు పెరుగుతున్నారని, స్వామివారి ఆలయం లేకపోవడం కొరతగా ఉందన్నారు. అచ్చంపేటలో కనీసం 20 సెంట్లు స్థలాన్ని కేటాయించితే దాతల విరాళాలతో ఆలయాన్ని నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సాధ్యాసాధ్యాలపై అధికారులను సంప్రదించి స్థల కేటాయింపుకు తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. సేవా సమితి సభ్యులు సత్కరించారు. సంఘ సభ్యులు, తాళ్ల చెరువు సర్పంచ్ కిక్కురు అర్లారెడ్డి, ఉప సర్పంచ్ షేక్ జాని, జిల్లా బీసీ కార్యదర్శి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ రావిశెట్టి రంగయ్య, ఎంపీటీసీ తెల్లమేకల నాగరాజు, అనిల్ పాల్గొన్నారు.

పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వరరావుకు సత్కారం

సత్తెనపల్లి: రాబోయే రెండు సంవత్సరాల్లో సత్తెనపల్లి పట్టణంలో అందరినీ కలుపుకొని మంచి సేవా కార్యక్రమాలతో పాటు ఐక్యత కూడకట్టడం కోసం కృషి చేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చల్లంచర్ల సాంబశివరావు అన్నారు. పట్టణ ఆర్య వైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికై న మద్ది వెంకటేశ్వరరావును ఆర్యవైశ్య సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సత్కరించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్య సేవా సమితి అధ్యక్షుడు వెలుగూరి శరత్‌బాబు అధ్యక్షత వహించగా, చలివేంద్ర సంఘం అధ్యక్షులు మధుసూధనరావు, గౌరవ అధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి విశ్వేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు, తదితరులున్నారు.

ప్రారంభమైన న్యూ ఇయర్ సందడి

బెల్లంకొండ: మండలంలో నూతన సంవత్సర సందడి ఆదివారం నుంచి ప్రారంభమైంది. నూతన సంవత్సరం సందర్భంగా దుకాణాలు, స్వీటు షాపులు, బేకరీలు, మార్కెట్‌లు కొనుగోలుదారులతో నిండి పోయాయి. వేడుకలకు యువత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. అదే విధంగా గ్రామాలలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

అంతటా న్యూఇయర్ జోష్

- నిండుగా చాక్లెట్స్, డ్రైఫ్రూట్స్ ప్యాక్స్‌తో నోరూరించే స్వీట్ షాపులు
- వెరైటీ కేక్‌లు, ఆఫర్లతో స్వాగతిస్తున్న బేకరీలు
- రకరకల పూలదండలు, బొకేలతో ఆకర్షిస్తున్న ప్రత్యేక స్టాళ్లు



కొత్త రుచులతో స్వాగతిస్తున్న మిఠాయిలు

యడ్లపాడు: ఎన్నో అనుభూతులను.. అనుభవాలను పంచి ఇచ్చిన మరో సంవత్సరం తోక చుక్కలా రాలి పోయింది. నెలలు రోజులుగా.. రోజులు గంటలై.. గంటలు నిమిషాలు.. క్షణాలై ఓ ఏడాది మన గుప్పెట్లో నుంచి జారి అదృశ్యమై అంతర్ధానమైంది. మరెన్నో ఆశల ఊసులు మోసుకొని నవ్వుతూ పలకరించేందుకు కొత్త సంవత్సరం రానే వచ్చింది. చేదు జ్ఞాపకాలను తుడిచేసి.. దుఃఖాలను మరిపించే సుగంధంలా హృదయాలను సుతారంగా తాకనుంది. నూతన సంవత్సరం వేడుకలు 365 రోజులు తీపి జ్ఞాపకంగా గుండెల్లో గుర్తుండిపోయేలా సెలబ్రేషన్స్ చేసుకునేందుకు యువతరం ఉవ్విళ్లూరుతోంది. కొత్త ఏడాదిలోనే ఎన్నికలు వస్తుండటంతో రాజకీయ నాయకులు, కార్యకర్తల్లోనూ మంచి జోష్‌తో ఉన్నారు. ఒకప్పుడు కొత్త ఏడాది వస్తుందంటే ప్రతిఇంటా వంటకాలు చేస్తూ ఎంతో హడావిడిగా కనిపించేవారు. ఇప్పుడు ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయడం, సరదాగా బైక్, కార్లపై రయ్‌నా వెళ్లి బేకరీలు, మిఠాయి దుకాణాలు, పూల అంగళ్లు వెళ్లి నచ్చినవి రెడీమెడ్‌గా ఉన్న వాటిని కొని ఫోన్‌పే, గూగుల్‌పే చేయడం పరిపాటిగా మారింది.



లవ్ సింబల్స్‌తో రెడీ చేసిన భారీ కేక్



బార్బీ బొమ్మ ఆకారంలో తయారైన న్యూ ఇయర్ కేక్

ఇప్పటికే కొత్త సంవత్సరం క్యాలెండర్లు, డైరీలు, స్వీట్, చాక్లెట్స్, డ్రై ఫ్రూట్స్ గిఫ్ట్‌ప్యాక్‌లు దుకాణాల్లో అందమైన బాక్సుల్లో అన్ని రకాల సైజుల్లో ఆకర్షణీయంగా స్వాగతిస్తున్నాయి. స్వీట్ల వైరటీలు కొత్త కాంబినేషన్లతో సరికొత్త రుచులు అందించేందుకు సిద్ధమై అందరికీ నోరూరిస్తున్నాయి. వెనీలా, బటర్ స్కాచ్, పైనాపిల్, కస్టర్డ్ యాపిల్ ఫ్లేవర్లలో కస్టమర్ల అభిరుచులకు తగ్గట్టుగా కేక్‌లను బేకరీల నిర్వాహకులు తయారీ చేస్తున్నారు. ఎన్ని



ఆత్మీయుల కోసం రెడీమెడ్‌గా తయారు చేసిన డ్రైఫ్రూట్ ప్యాకెట్లు



వైఎస్సార్ సీపీ రంగులతో తయారైన గజమాల

రకాల కేక్‌లు ఉన్నా కొత్త వెరైటీ కూల్ కేక్‌లు యువత మనసుల్ని ఆకర్షిస్తున్నాయడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకప్పుడు మహానగరాల్లో మాత్రమే దొరికే ఖరీదైన పూల మాలలు, భారీ గజ మాలలు, బొకేలు ఇప్పుడు జిల్లాలోని అన్ని పట్టణాల్లోనూ లభిస్తున్నాయి. మంచి క్రేజ్ ఉండే వీటిని కొత్త ఏడాది విక్రయించేందుకు పూల వ్యాపారులు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. తమ అభిమాన నేతలకు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలుపుతూ నాయకుల ఇళ్లు, కార్యాలయాలు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రధాన వీధుల్లో, కూడళ్లలో భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

తహసీల్దార్ జాన్‌సైదులు సేవలు అభినందనీయం

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాదు



తహసీల్దార్ జాన్‌సైదులు దంపతులను సత్కరిస్తున్న జేసీ ఎ.శ్యాంప్రసాద్

శావల్యాపురం: రెవెన్యూ శాఖలో ప్రజల నుంచి ఫిర్యాదులకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించిన తహసీల్దార్ షేక్ జాన్‌సైదులు సేవలు అభినందనీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాదు అన్నారు. ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ జాన్‌సైదులు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది, రేషన్ డీలర్లు కలిసి ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈసందర్భంగా జేసీ శ్యాంప్రసాదు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పదోన్నతులు పొందుతూ 39 సంవత్సరాల పాటు మెరుగైన సేవలు ప్రజలకు అందించటం అభినందనీయమన్నారు. అనంతరం తహసీల్దార్ షేక్ జాన్‌సైదులు దంపతులను పూలమాలలు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, సొసైటీ చైర్మన్లు నాగులపాటి చెన్నయ్య, బొల్లా వెంకట సాంబశివరావు, ఈపూరు మార్కెటు యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, మండల కో-ఆప్షన్ సభ్యుడు దూదేకుల హుస్సేన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు స్వర్ణాల వెంకటరావు, ఎంపీడీఓ పేరుమీనా సీతారామయ్య, డీటీ వేముల వెంకట నాగరాజు, జిల్లా రెవెన్యూ సంఘం అధ్యక్షుడు మల్లేశ్వరరావు, జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షుడు రఘుబాబు, తహసీల్దార్లు అంకారావు, పుల్లారావు, కిరణ్‌కుమార్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి

- కలిసికట్టుగా సీఎం వైఎస్ జగన్‌కు అండగా ఉందాం
- వక్ఫ్‌బోర్డ్ మైనార్టీ జోనల్ ఇన్‌చార్జ్ హిమామ్ హుస్సేన్



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న హిమామ్‌హుస్సేన్, నాగుర్‌మీరాన్, మౌలాలి, లాల్‌బాషా, తదితరులు

సత్తెనపల్లి: జనహృదయ నేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి రిజర్వేషన్లు కల్పిస్తే ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంతకు మించిన సముచిత స్థానం ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి కల్పించారని వక్ఫ్‌బోర్డు మైనార్టీ జోనల్ ఇన్‌చార్జ్ ఎస్‌కే హిమామ్ హుస్సేన్ స్పష్టం చేశారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి అధ్యక్షతన జరిగిన ముస్లిం మైనార్టీ నేతల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో ముస్లిం మైనార్టీలకు గౌరవం అందుతుందని, నియామక పదవుల్లోనూ సముచిత స్థానం కల్పిస్తున్నారని, వైఎస్సార్‌సీపీకి మనం అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సహకారంతో ఈద్గా, ప్రహరీ గోడకు నిధులు సమీకరించుకోవటం, రూ.కోట్ల విలువైన స్థలాన్ని మసీదుకు సేకరించుకోవడం జరిగిందన్నారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, సత్తెనపల్లి నియోజకవర్గంలో అంబటి రాంబాబును ఎమ్మెల్యేగా మళ్లీ గెలిపించుకునేందుకు మనమందరం కలిసికట్టుగా వారికి అండగా ఉందామని పిలుపునిచ్చారు. ముందుగా హర్ దిల్ మే వైఎస్సార్, హమ్ సబ్ జగన్‌కే సాథ్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, 5వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ సలీం, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ లాల్ బాషా, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు షేక్ ముక్తార్, వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా పల్నాడు జిల్లా కో కన్వీనర్ షేక్ జానీ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధికార ప్రతినిధి ఎస్‌ఎం యూనస్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూల్ బాషా, మైనార్టీ విభాగం నాయకులు హుస్సేన్, షేక్ మహ్మద్ గని, అబ్దుల్ రెహమాన్, సుభాని, ఖలీల్, షేక్ జానీ తదితరులున్నారు.

వైభవంగా ధనుర్మాస పూజలు

- పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు
- రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి గ్రామోత్సవం



పట్టణంలోని రైల్వేస్టేషన్‌రోడ్డులో భక్తవరదుని అలంకారంలో శ్రీవారు

సత్తెనపల్లి: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలు దేవాలయాల్లో ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పట్టణంలోని వడ్డవల్లి రామాలయం, వెంకటేశ్వరస్వామి దేవాలయం, రైల్వేస్టేషన్‌రోడ్‌లోని అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఐదు లాంతర్ల సెంటర్‌లోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయం, గడియార స్తంభం సెంటర్‌లోని కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి దేవాలయంలో భక్తవరదుని అలంకారంలో శ్రీవారు భక్తులకు దర్శనమిచ్చారు. రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు, కనకతప్పెట్లు, 108 మందితో కోలాట ప్రదర్శనతో గ్రామోత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యనిర్వహణాధికారి రంగిశెట్టి సూర్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

పెంచిన పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

ఎంపీపీ మేకల శారద శ్రీనివాసరెడ్డి

కారెంపూడి: సోమవారం నుంచి పెంచిన కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి ఆదివారం విలేకర్లకు తెలిపారు. గతంలో ఇస్తున్న రూ.2,750 పింఛన్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.3 వేలకు పెంచడం జరిగిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అవ్వాతాతలతో పాటు ఇతర పింఛన్లు పొందుతున్న వారి శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని దేశంలో ఎక్కడా లేని విధంగా ఎక్కువ మొత్తంలో పింఛన్లు ఇస్తున్న ఘనతను జగనన్న ప్రభుత్వం సొంతం చేసుకుందన్నారు. పేదవారి సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసినన్ని సంక్షేమ కార్యక్రమాలు పలు రాష్ట్రాలకు ఆదర్శమయ్యాయన్నారు. పెంచిన పింఛన్లను గ్రామ వలంటీర్లు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి వేడుకగా పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. అవ్వాతాతలకు నూతన సంవత్సర కానుకగా జగనన్న పింఛన్లు పెంచడం హర్షణీయమన్నారు. ఇదిలా ఉంటే కొత్తగా మండలానికి 235 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. కారెంపూడికి 47, చినగార్లపాడు 8, చినకొదమగుండ్ల 20, చింతపల్లి 19, గాదెవారిపల్లె 39, పేటసన్నెగండ్ల 16, పెదకొదమగుండ్ల 26, ఒప్పిచర్ల 17, నరమాలపాడు 9, మిరియాలకు 34 పింఛన్లు మంజూరయ్యాయని వివరించారు.

రాజుపాలెం ఎస్ఐ వీఆర్‌కు బదిలీ

రాజుపాలెం: స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐగా పనిచేస్తున్న ఎం.నారాయణను పల్నాడు జిల్లా ఎస్పీ వీఆర్‌కు ఆదివారం పంపించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్నారని, పనులు సక్రమంగా లేదని వీఆర్‌కు పంపించినట్లు తెలుస్తుంది. సత్తెనపల్లి రూరల్ ఎస్‌ఐగా పనిచేస్తున్న ఎస్‌కే సమీరుద్దీన్‌ను ఇన్‌చార్జిగా నియమించగా బాధ్యతలు స్వీకరించారు.

రాజుపాలెం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ..

సత్తెనపల్లి డీఎస్పీ ఆదినారాయణ డిసెంబర్ 31 కావడంతో రాజుపాలెం పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. ఇద్దరు సిబ్బందికి ఒక్కొక్క గ్రామాన్ని కేటాయించారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, అనుమతులు లేకుండా ర్యాలీలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కరెంటు స్తంభానికి ఢీకొట్టిన కారు

కారెంపూడి: విద్యుత్తు స్తంభాన్ని కారు ఢీ కొనడంతో అది విరిగిపడి తృటిలో ప్రాణాపాయం తప్పిన ఘటన స్థానిక శ్రీచక్ర సిమెంట్స్ సమీపంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. కారు రోడ్డు మార్జిన్‌లో ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీ కొనడంతో స్తంభం విరిగి కింద పడింది. దీంతో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ ఏర్పడి ఆ ప్రాంతంలో కరెంటు నిలిచిపోయింది. ఇదిలా ఉంటే కారులో ఉన్న వారు కారు వదలి వెళ్లిపోయారు. నేలవాలిన తీగలు వి నుకొండ వెళ్లే రహదారి మార్గంలో ప్రయాణించే వారితోపాటు కారులో ఉన్న వారిపై పడినా ప్రాణాపాయం సంభవించేది.

నూతన సంవత్సర వేడుకలకు ఏర్పాట్లు

మాచర్ల: నూతన సంవత్సర వేడుకలకు పట్టణం సిద్ధమైంది. దేవాలయాలు, చర్చిలు, మసీదులను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. వేలాది మంది పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు చేసుకోవటానికి సిద్ధమవుతున్నారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు దేవాలయాలలో పూజా కార్యక్రమాలు, ప్రార్థనలు చేసుకునేందుకు ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడ దేవాలయాలను ముస్తాబు చేయగా ధనుర్మాసాన్ని పురస్కరించుకొని తెల్లవారు ఝాము నుంచే భక్తులు పూజలు నిర్వహించనున్నారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరుపనున్నారు. సంబరాలు జరుపుకోవటానికి ప్రజలంతా సిద్ధమయ్యారు.

శాంతియుతంగా వేడుకలను నిర్వహిద్దాం

సీఐ శరత్‌బాబు

మాచర్ల: పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అర్బన్ సీఐ పి శరత్‌బాబు కోరారు. అనుమతులు లేకుండా ఎవరూ సభలు, సమావేశాలు నిర్వహించవద్దని అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ విషయాన్ని గమనించి ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలన్నారు.

కెనాల్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



సత్తెనపల్లి: పీడబ్ల్యూడీ వర్క్ షాప్స్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్-2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సత్తెనపల్లి డివిజన్ ఎన్.ఎస్.కెనాల్స్ కార్యాలయ ఆవరణలో యూనియన్ కమిటీ కార్యాలయంలో యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య ఆదివారం ఆవిష్కరించి మాట్లాడుతూ యూనియన్ కెనాల్స్ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. నాగార్జునసాగర్ కుడి కాలువపై ఖాళీగా ఉన్న వర్క్ ఇన్‌స్పెక్టర్, లస్కర్, కార్యాలయ సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలన్నారు. డివిజన్ కమిటీ గౌరవ అధ్యక్షుడు, న్యాయవాది నరిశెట్టి వేణుగోపాల్ మాట్లాడారు. యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శి కంభాల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ సత్తనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పి.యిర్మీయా, ఏఐటీయూసీ సత్తెనపల్లి పట్టణ అధ్యక్షుడు డీఆర్ మస్తాన్, ఏఐటీయూసీ నాయకులు షేక్ మహబూబ్, నర్రా కోటేశ్వరరావు, ఏ రమేష్, సూరిబాబు, శ్రీనివాసరావు, షేక్ ఖాన్ ఉన్నారు.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాతంగా జరుపుకోండి

నకరికల్లు: ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎస్ఐ ఏ బాలకృష్ణ ప్రజలకు సూచించారు. మండలంలో ఆదివారం పలుకూడళ్లలో పికెటింగ్ ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండని పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవన్నారు. రోడ్లపై భారీశబ్దాలతో ద్విచక్రవాహనాలు నడపకూడదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. నిబంధనలు అతిక్రమించకుండా ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

పేదల పక్షాన నిలబడిన వ్యక్తి సుబ్బారావు

సత్తెనపల్లి: నమ్మిన సిద్ధాంతాల కోసం కడవరకు పేదల పక్షాన నిలబడిన వ్యక్తి దివంగత న్యాయవాది, కామ్రేడ్! బూసి సుబ్బారావు అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు, సీనియర్ న్యాయవాది పక్కాల సూరిబాబు అన్నారు. న్యాయవాది రాజ వరపు నరసింహారావు, బూసి సుబ్బారావు మిత్రమండలి ఆధ్వర్యంలో పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో దివంగత న్యాయవాది బూసి సుబ్బారావు 6వ వర్ధంతి సభ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారూరి లింగారెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగింది. తొలుత సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంగా పనిచేయండి

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, తదితరులు

అమరావతి: నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా వచ్చే ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ గెలుపుకోసం పనిచేయాలని పెదకూరపాడు శాసన సభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వైకుంఠపురంలో నిర్వహించిన కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొలుత గ్రామంలో ఉన్న సమస్యలపై నాయకులు, కార్యకర్తలు చర్చించి అంచనాలను తయారు చేసి తనకివ్వాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం నాయకులు పనిచేస్తూ అవసరమైతే తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలలో వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గ్రామంలో డ్రైనేజీ రిపేర్లు, కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ నిర్మాణానికి అంచనాలు వెంటనే తయారు చేసి తనకు అందించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. తొలుత గ్రామంలో కొలువై ఉన్న వెంకటేశ్వరస్వామి వారిని ఎమ్మెల్యే శంకరరావు దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, వైఎస్సార్‌సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ నాయుడు రాంబాబు, గ్రామ ఉప సర్పంచ్ గుబ్బా కృష్ణయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు మంగిశెట్టి కోటేశ్వరరావు, నంబూరు బాబురావు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



పాస్టర్లకు నూతన వస్త్రాలను బహుకరించి, 2024 క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ప్రెసిడెంట్ మామిడి ఐజాక్

రెంటచింతల: వివిధ ప్రాంతాల లో జీసస్ పాస్టర్ ఫెలో షిప్ ఆధ్వర్యంలో పని చేస్తున్న పా స్టర్లు జనులను సన్మార్గంలో నడిపించాలని మండల పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ మామిడి ఐజాక్ అన్నారు. ఆదివారం స్థానిక అంబేడ్కర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాస్టర్లకు నూతన వస్త్రాలను బహూకరించి ఆయన మాట్లాడారు. నూతన సంవత్సరం క్యాలెండర్లను పాస్టర్లు, సంఘ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చి రైట్ రెవ. కటికల ఏసుదానం, గురజాల ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవ. సీహెచ్ మరియదాసు, పాస్టర్లు సత్యం, ఆశీర్వాదం, జోసఫ్ తదితరులున్నారు.

అక్రమ మద్యం పట్టివేత

రూ.32 వేలు విలువ చేసే మద్యం స్వాధీనం



మద్యం బాటిళ్లు, నిందితుడితో పట్టణ సీఐ పీవీ ఆంజనేయులు, ఎస్ఈబీ సీఐ ఎస్. కొండారెడ్డి

పిడుగురాళ్ల: తెలంగాణ నుంచి అక్రమంగా ఆంధ్రప్రదేశ్‌లోకి తరలిస్తున్న నిషేధిత తెలంగాణ మద్యం బాటిళ్లను పిడుగురాళ్ల పోలీసులు, ఎస్ఈబీ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో తెలంగాణ వైపు నుంచి వస్తున్న కారును తనిఖీ చేయగా కారులోని పలు ప్రదేశాల్లో దాచిపెట్టి మద్యాన్ని తరలిస్తున్నారు. పోలీసులు మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం సీసాలను తరలిస్తున్న శానం శేషుబాబును అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ మద్యం విలువ రూ.32వేలు ఉంటుందని పట్టణ సీఐ పీవీ ఆంజనేయులు, పిడుగురాళ్ల ఎస్ఈబీ సీఐ ఎస్.కొండారెడ్డిలు తెలిపారు. ఈ తనిఖీల్లో పట్టణ ఎస్ఐ కోటయ్య, పఠాన్ రబ్బానీ ఖాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మంచుదుప్పట్లో పిడుగురాళ్ల

పిడుగురాళ్ల: రోజురోజుకు తీవ్రమవుతున్న చలి పంజా విసురుతుంది. తెల్లవారు జాము నుంచి ఉదయం పది గంటల వరకు ఆదివారం మంచు వర్షంలా కురవటంతో పిడుగురాళ్ల పట్టణమంతా మంచుదుప్పటితో పరిచినట్లుగా కనిపిస్తోంది. రహదారులన్నీ మంచుమయంగా మారిపోయాయి. రాకపోకలకు వాహనదారులు లైట్లు వేసుకొని నిదానంగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

